**WANTED** **విలేకరులు కావలెను**



www.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 01 | సంచిక : 03 (కాంప్లిమెంటరీ కాపీ) | బుధవారం | 03.04.2024






**'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.**

**సెల్ : 9676400812**


## యాక్షన్ ప్లాన్ రెడీ చేయండి

- **జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా**

సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ తో కలిసి ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఎంఎన్ఓలు, ఎంఓఎంబీ ఇంజనీర్లు, ఏఈలు, సమాఖ్య అధ్యక్షులతో సమీక్ష నిర్వహించారు.




3 లో


## బీజేపీని ఎదుర్కొనే శక్తి కాంగ్రెస్‌కే ఉంది

- **స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

బీజేపీని ఎదుర్కొనే శక్తి కాంగ్రెస్ ఉందని, అందుకే ఆ పార్టీలో చేరానని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థిగా కడియం కావ్యను ప్రకటించినందుకు ఆయన కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీ, డిప్ దాస్, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.




4 లో

General News

# సైబర్ నేరగాళ్లతో జాగ్రత్తగా ఉండాలి

## పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ



**సిద్దిపేట, మన చౌరాస్తా :** సైబర్ భాదితులకు మెరుగైన సేవలను అంధించేదుకు సైబర్ వారియర్స్ పనిచేయాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్, అదనపు డీజీపీ షికాగోయల్ ఐపీఎస్ ఆదేశానుసారం ప్రతి పోలీసు స్టేషన్ లలో సైబర్ వారియర్స్ కు ప్రత్యేక ఫోన్స్, సిమ్స్ అందించడం జరిగిందన్నారు. పెరిగిపోతున్న టెక్నాలజీకి తగ్గట్టుగానే దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో జిల్లాలో సైబర్ క్రైమ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు, తద్వారా సైబర్ నేరాల నియంత్రణకు పోలీస్ మెరుగైన సేవలు అందించాలని సూచించారు. జిల్లాలో జరిగే సైబర్ నేరాలను ఎక్కడికక్కడే నియంత్రించేందుకు పోలీస్ స్టేషన్ వారీగా ఈ విభాగాలు కృషి చేస్తాయని తెలిపారు టెక్నాలజీపై పట్టున్న సిబ్బందిని సైబర్ నేరాల నియంత్రణకు ఉపయోగించి ప్రజలకు త్వరితగతిన సేవలిందించేలా ఈ సైబర్ వారియర్స్ ని తయారు చేశామన్నారు. జిల్లా పరిధిలో 26 మంది సిబ్బందిని సైబర్ క్రైమ్ నేరాలను పరిష్కరించేందుకు కేటాయించినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. సైబర్ నేరాలకు గురైన వ్యక్తులు 1930 కి కాల్ చేసి గాని, ఎన్సీఆర్పీ పోర్టల్ ద్వారా గాని ఫిర్యాదు నమోదు చేసుకున్న అనంతరం వారి యొక్క అప్లికేషన్ స్టేటస్ ను తెలుసుకోవడానికి తిరిగి 1930 కాల్ చేసిన వెంబడే తమ ఏరియా లో గల సైబర్ వారియర్ కు సులువుగా ఫోన్ కనెక్ట్ అయి తమ అప్లికేషన్ స్టేటస్ తెలుసుకోవడానికి వీలుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏసీపీ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ శేఖర్, సైబర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది రాము, హరీష్, సైబర్ వారియర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### సీఎస్‌ను కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

హైదరాబాద్, మన చౌరాస్తా: సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిశారు. మంగళవారం ఆమెకు రైతుల సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. అన్ని పంటలను రూ. 500 బోనస్‌తో కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. పంట నష్టపోయిన రైతులకు రూ.25 వేలు నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

# పోలింగ్ సిబ్బందికి వసతులు కల్పించండి



**జనగామ, మన చౌరాస్తా :** వచ్చే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు తగిన సౌకర్యాలు కల్పించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె జంగయ్య, చావ రవి కోరారు. ఈ మేరకు మంగళవారం తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రతి 800 మంది ఓటర్లకు ఒక పోలింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు ఒక అదనపు పోలింగ్ ఆఫీసర్ ను కేటాయించాలన్నారు. పోలింగ్ సిబ్బందికి భోజన వసతి కల్పించాలన్నారు. అన్ని జిల్లాల్లోని అన్ని పీఓలు, ఏపీఓలు, ఓపీఓలకు ఏకరూప వేతనం చెల్లించాలన్నారు. రిసెప్షన్ సెంటర్ నుండి పోలింగ్ సిబ్బందికి వారి నివాస స్థలాలకు రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. గర్భిణులు, బాలింతలు, దీర్ఘకాల వ్యాధులతో బాధపడుతున్న వారు, సంవత్సరం లోపు పదవీ విరమణ చేసే ఉపాధ్యాయులకు ఎన్నికల విధులను మినహాయించాలని కోరారు. అర్హత కలిగిన పోలింగ్ సిబ్బంది అందరికీ తుది శిక్షణాతరగతి రోజే పోస్టల్ బ్యాలెట్ అందజేసి ఓటు హక్కును వినియోగించుకొనే అవకాశం కలిగించాలని విజ్ఞప్తి చేశారు.



# కలెక్టర్ పై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తీరుపై రాష్ట్ర ఎన్నికల కమిషన్కు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశామని సీపీఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ తెలిపారు. మంగళవారం బచ్చన్నపేటలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జనగామ జిల్లా కలెక్టర్ తన చాంబర్లో సీపీఎం నేతలతో దురుసుగా ప్రవర్తించి అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. ఆయనను ఎన్నికల విధుల నుండి తప్పించాలని కోరారు. ఎన్నికల సంబంధించిన అంశాల పైన ఎన్నికల రిటర్నింగ్ అధికారైన కలెక్టర్ షేక్ రిజ్వాన్ పాషా దృష్టికి తీసుకెళ్లేందుకు కలెక్టర్ కార్యాలయానికి సీపీఎం జిల్లా కార్యదర్శి కనకారెడ్డితోపాటు సీపీఎం ప్రతినిధి బృందం వెల్లడం జరిగిందని అన్నారు. కలెక్టర్ ను కలిసేందుకు ప్రయత్నించగా ఆయన దురుసుగా ప్రవర్తించారని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు రామగళ్ల అశోక్, బైరగోని బాల రాములు, నాయకులు పర్వతం నరసింహులు, కుమార్ పాల్గొన్నారు.



# ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్

**సిద్దిపేట, మన చౌరాస్తా :** పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సిద్దిపేట పట్టణం హైదరాబాద్ రోడ్ కొత్త బస్టాండ్ ఎదురుగా నెంబర్ ప్లేటు లేని వాహనాలు, త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగుపై పోలీసులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. సంబంధిత వాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, నెంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలపై, మైనర్ డ్రైవింగ్ పై 58 కేసులు నమోదు చేశారు. నెంబర్ ప్లేట్ లేని 8 వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సిద్దిపేట ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్, ఇన్ స్పెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు రవాణా శాఖ ఉత్తర్వుల మేరకు నెంబర్ ప్లేట్ వాహనాలకు బిగించుకోవాలన్నారు. తప్పకుండా హెల్మెట్ ధరించాలని, లేదంటే సీజ్ చేస్తామని హెచ్చరించారు. వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ వినయ్ సాగర్, ఏఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



Local News

# యాక్షన్ ప్లాన్ రూపొందించండి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ, మన చౌరాస్తా :** వేసవి వేళ సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీ స్థాయిలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ తో కలిసి ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఎంఎన్ఓలు, ఎంఓఎంబీ ఇంజనీర్లు, ఏఈలు, మండల సమాఖ్య అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఇచ్చిన ఉత్తర్వుల మేరకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ఈ రెండు నెలల్లోపు పాఠశాలల మరమ్మతుల పనులను వేగంగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వీఓలు పాఠశాలలను సందర్శించి సమస్యలను గుర్తించాలన్నారు. ఈ కమిటీకి చైర్మన్ గా మహిళా సంఘాల అధ్యక్షులు, కన్వీనర్ గా హెడ్ మాస్టర్ ఉంటారని ఆయన పేర్కొన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరకు రూ. 25 వేల వరకు సంబంధిత సంఘాల ద్వారా అందిస్తామని, రూ. లక్ష పైబడిన వాటికి జిల్లా కలెక్టర్ ఆమోదిస్తారని చెప్పారు. తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తాగునీరుకు ఇబ్బంది లేకుండా మరమ్మతు పనులను చేపట్టాలని, మండల ప్రత్యేక అధికారి రెండు గ్రామ పంచాయతీలను, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి రెండు గ్రామాలను సందర్శించి, పరిశీలించాలని వివరించారు. జిల్లాలో పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వేయింగ్ మెషీన్ లు, ప్యాడీ క్లీనర్లు, గన్నీ బ్యాగులను సరిచూసుకోవాలని, వాటిని సరైన విధంగా నిర్వహించాలని సూచించారు. అంతకుముందు హీట్ స్ట్రోక్ పై తీసుకునే జాగ్రత్తలపై పోస్టర్లను ఆవిష్కరించారు. సమీక్ష సమావేశంలో జడ్పీ సీఈవో అనిల్ కుమార్, డీఏఓ వినోద్ కుమార్, డీఆర్డీఏ మొగులప్ప, డీసీఎస్ఓ రోజా రాణి, డీఎం సీఎస్ ప్రసాద్, డీఈఓ రాము, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 5 నుంచి నిట్‌లో స్ప్రింగ్ స్ప్రీ

**హనుమకొండ, మన చౌరాస్తా :** నిట్ వరంగల్ వార్షిక సాంస్కృతిక ఉత్సవం, స్ప్రింగ్ స్ప్రీ కార్యక్రమంలో ఏప్రిల్ 5 నుంచి 7 వరకు నిర్వహించనున్నారు. 1978 నుంచి నిర్వహిస్తోన్న ఈ ఉత్సవం దక్షిణ భారతదేశంలోని అతిపెద్ద సాంస్కృతిక ఉత్సవాల్లో ఒకటి. స్ప్రింగ్ స్ప్రీ కళ, సాహిత్యం, నాటకం, నృత్యం, సంగీతం, క్విజ్, ఫోటోగ్రఫీ మరియు పెయింటింగ్, ఫ్యాషన్ షో, రాక్ మ్యూజిక్ కాంపిటీషన్ రంగాలలో అనేక ఈవెంట్ లను ప్రదర్శిస్తోంది. స్పాట్ లైట్ ఈవెంట్ లు (నాటకం, నృత్యం మరియు కళల రంగాలు), కొరియో నైట్ (డ్యాన్స్ పోటీలు), అల్లూర్ (ఫ్యాషన్ షో), డైరెక్టర్స్ కట్ (కళాకారులు, దర్శకులను ప్రోత్సహించే కార్యక్రమం), నుక్కడ్ నాటకం (సామాజిక సమస్యలపై దృష్టి సారించే వీధి నాటకం), వివిధ క్లబ్ ల నుండి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఏప్రిల్ 5న గాయకుడు హరిచరణ్, ప్రముఖ సౌత్ ఇండియన్ రాక్ బ్యాండ్ చౌరస్తా ప్రదర్శన ఇవ్వనున్నారు. 6న సాయంత్రం గాయకుడు నకాష్ అజీజ్, ఇండియన్ రాక్ బ్యాండ్ లోహర్‌ది బ్లాక్ స్మిత్ ప్రదర్శన ఇవ్వనున్నారు. నిట్ వరంగల్‌కు చెందిన విద్యార్థులు, ఇతర విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు మూడు రోజులపాటు జరిగే ఉత్సవాల్లో పాల్గొంటారని ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి, డైరెక్టర్ నిట్ వరంగల్, ప్రొఫెసర్ డి. శ్రీనివాసాచార్య, డీన్, స్టూడెంట్ వెల్ఫేర్ తెలిపారు.




# పెండ్యాల జయశ్రీకి కాశీ విశ్వేశ్వర అవార్డు

**హనుమకొండ, మన చౌరాస్తా:** హనుమకొండలోని హంపి నాట్య కళానిలయం ప్రిన్సిపాల్ పెండ్యాల జయశ్రీకి ప్రతిష్టాత్మకమైన ద్వాదశ జ్యోతిర్లింగ కాశీ విశ్వేశ్వర అవార్డును ప్రదానం చేశారు. సోమవారం భువనగిరిలో శ్రీ వాగ్దేవి విద్యా సంగీత కళా నాట్య సంస్కృతి సంస్థ వ్యవస్థాపకులు నాగేంద్ర యాదవ్ ఈ అవార్డులు ఆమెకు అందజేశారు. ఆమెతోపాటు 20 మంది శిష్య బృందానికి నాట్య రవలి అవార్డును అందజేశారు. అవార్డు అందుకున్న జయశ్రీ ని, వారి శిష్య బృందాన్ని పలువురు అభినందించారు.

# ఇద్దరు నకిలీ నక్సలైట్లు అరెస్ట్




**హనుమకొండ, మన చౌరాస్తా:** నక్సల్ పేరుతో బెదిరింపులకు పాల్పడుతున్న ఇద్దరు నకిలీ నక్సలైట్లను హనుమకొండ, సీసీస్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ అరెస్ట్ కు సంబంధించి హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడించారు. నాలుగు రోజుల క్రితం భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు చర్ల శబరి ఏరియా కమిటీ సీపీఐ మావోయిస్ట్ కమెండర్ దేవన్న పేరున గుర్తు తెలియని వ్యక్తి ఎన్ఎస్ఆర్ గ్రూప్ వారికి, హజార హాస్పిటల్, దీపక్ స్కిన్ క్లినిక్ హాస్పిటల్ కు లెటర్ ఇచ్చారు. ఇందులో పాలను ఎక్కువ ధరకు అమ్ముతున్నారని, రోగుల ప్రాణాలతో తో చెలగాటం ఆడుతూ, డబ్బులు అధిక మొత్తంలో దోచుకుంటున్నారని అందుకు ఎన్ఎస్ఆర్ గ్రూప్, హాస్పటల్ వారిని ఆస్తుల వివరాలు, భూమి పత్రాలు, ఇంటి స్థల పత్రాలు, హాస్పిటల్ లైసెన్సు, డబ్బులు పట్టుకొని చర్చకు రావాల్సిందిగా ఆదేశించారు. ఈ విషయాన్ని పోలీసు వారికి తెలియపరచినచో ఈడీ, సీబీఐ వారికి పట్టిస్తామని లేకుంటే మా నక్సలైట్ చేతిలో చచ్చిపోతారని బెదిరించారు. ఎన్ఎస్ఆర్ గ్రూప్ వారు, హాస్పిటల్ వారు వారి వారి పోలీస్ స్టేషన్ పరిధిలో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మంగళవారం ములుగు రోడ్డు లో ఉన్న హనుమాన్ జంక్షన్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా నల్లబెల్లి మండలం గుండ్లపాడు గ్రామానికి చెందిన దాసరి శ్రీకాంత్, వరంగల్ జిల్లా కరీమాబాద్కు చెందిన బాలిని మహేష్ పట్టుబడ్డారు. వీరి వద్ద రెండు ఫోన్లు, లెటర్ ప్యాడ్ పత్రాలు, మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు.

# కడియం.. సిగ్గుంటే రాజీనామా చెయ్

- లేదంటే జనగామ జిల్లాలో తిరగనియ్యం
- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ తిరుమల్‌రెడ్డి



**జనగామ, మన చౌరాస్తా :** అన్నం పెట్టిన పార్టీకి సున్నం పెట్టే రకం కడియం శ్రీహరి అని బీఆర్ఎస్వీ జనగామ జిల్లా కోఆర్డినేటర్ రావుల తిరుమల్‌రెడ్డి అన్నారు. తనకు సిగ్గుంటే బీఆర్ఎస్ బీఫామ్ మీద గెలిచిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ బీఫామ్తో మరోసారి గెలవాలని సవాల్ విసిరారు. మంగళవారం తిరుమల్రెడ్డి మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. బీఆర్ఎస్ పార్టీలో అనేక పదవులు అనుభవించాక.. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో అధికార పార్టీలోకి వెళ్లడం కడియం అవకాశవాద రాజకీయానికి నిదర్శనమన్నారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం అని చెప్పుకునే కడియ శ్రీహరి.. వెనక్కి తిరిగి చూసుకుంటే వెన్నుపోటు రాజకీయం తప్ప మరోటి ఉండబోదన్నారు. ఎందరో ఉద్యమకారులు పార్టీ కోసం తమ జీవితాలు త్యాగం చేస్తే.. మధ్యలో వచ్చిన కడియంకు కేసీఆర్ పెద్దపీట వేసినా పార్టీని వీడడం బాధాకరమన్నారు. తన కూతురు రాజకీయ భవిష్యత్ కోసం ఎంతో మందిని నట్టేటా ముంచారని విమర్శించారు. వరంగల్ నుంచి పోటీ చేస్తున్న కడియం కావ్యకు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. బీఆర్ఎస్ బీఫామ్ మీద ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీహరి రాజీనామా చేయకపోతే జనగామ జిల్లాలో తిరగనివ్వబోమని తిరుమల్రెడ్డి వార్నింగ్ ఇచ్చారు.



# బీజేపీ మండల కమిటీ ఎన్నిక

**బచ్చన్నపేట, మన చౌరాస్తా:** భారతీయ జనతా పార్టీ బచ్చన్నపేట మండల నూతన కమిటీని మండల అధ్యక్షుడు చిమ్ముల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శులుగా మిన్నలపురం జలంధర్ (కొడవటూరు) , కందుకూరి నవీన్ (కొన్నె), బీజేవైఎం మండల అధ్యక్షునిగా బంగారు మహేష్ (నాగిరెడ్డిపల్లి), ఓబీసీ మోర్చా మండల అధ్యక్షునిగా గంగిశెట్టి శ్రీనివాస్ (కట్కూరు), కిసాన్ మోర్చా మండల అధ్యక్షునిగా నీల కనకయ్య (కొడవటూరు), ఎస్సీ మోర్చా మండల అధ్యక్షునిగా జంధ్యాల సురేష్ (పోచన్నపేట) ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ బేజాడి సిద్ధులు, జిల్లా కార్యవర్గ సభ్యులు శీలం కోటి రాజు, మండల నాయకులు సీత రాములు, జూకంటి గణేష్ , బీజేపీ సోషల్ మీడియా కో కన్వీనర్ గద్ద రాజు, నాయకులు కక్కెర్ల రాజు, నారాయణ, రాములు, రాంబాబు, మధుసూదన్ రెడ్డి, భాస్కర్, చంద్రమౌళి, రమేష్, సాయి, కిషన్ ,కరుణాకర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా కేంద్రంలోని ఏకశిలా డిగ్రీ కళాశాలలో జరిగిన ఎస్ఎఫ్ఐ 3వ మహాసభలో రెండో సారి జనగామ జిల్లా అధ్యక్షుడిగా దడిగే సందీప్, ప్రధాన కార్యదర్శిగా ధర్మ భిక్షంలను జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. జిల్లా కమిటీ సభ్యులుగా 19 మందిని ఎన్నుకొని భవిష్యత్ కర్తవ్యాలపై తీర్మానాలు చేసింది. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఏర్పాటు చేయాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని తీర్మానం చేసింది.



## కడియం శ్రీహరి దిష్టిబొమ్మ దహనం

**హనుమకొండ, మన చౌరాస్తా:** దళితులకు అన్యాయం చేసిన కడియం కావ్యను ఓడిస్తామని ఏబీఎస్ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా మందా నరేష్, కేయూ ఇన్చార్జి, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు బొట్ల మనోహర్ హెచ్చరించారు. మంగళవారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద అంబేడ్కర్ విద్యార్థి సమైక్య, బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కడియం శ్రీహరి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దళిత నాయకత్వాన్ని అణచి వేస్తూ వారి త్యాగాల పునాదుల మీద వివిధ పార్టీల నుండి టికెట్ తెచ్చుకుంటూ గెలుస్తూ పదవులు అనుభవిస్తూ అవకాశవాద రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో దళిత జాతి నాయకులను ఎదగకుండా అణగదొక్కిన ఏకైక వ్యక్తి కడియం శ్రీహరి అని, ఏ పార్టీలో ఉన్నా దళితులను భూస్థాపితం చేయడమే లక్ష్యంగా పెట్టుకొని పైకి మాత్రం నేను ఒక దళితున్ని అని చెప్పుకుంటూ పబ్బం గడుపుతున్న కడియం శ్రీహరి అని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఆయన కుమార్తె కడియం కావ్య ను చిత్తుచిత్తుగా ఓడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు మచ్చ పవన్కళ్యాణ్, కుమ్మరి శ్రీనాథ్, జూపాక చరణ్ ఎల్లూరి సాయికుమార్, ఓదెల అరిస్టాటిల్, జీవన్, వివేక్ తదితరులు పాల్గొన్నారు

## వైష్ణవి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కేంద్రంలో వైష్ణవి స్కూల్ పేరుతో నడుస్తున్న పాఠశాలని శ్రీచైతన్య పాఠశాలగా ప్రచారం నిర్వహించి మూడేళ్లుగా కార్పొరేట్ స్థాయి ఫీజులు వసూలు చేసిన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని టీజీవిపి రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ పిట్టల సురేష్ డిమాండ్ చేశారు. ఆ పాఠశాల గుర్తింపును రద్దుచేసి పాఠశాలలను సీజ్ చేసి విద్యార్థుల తల్లిదండ్రులు కట్టిన ఫీజులను తిరిగి తల్లిదండ్రులకు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మూడు సంవత్సరాల నుండి లేని పేరు చెప్పి తల్లిదండ్రుల దగ్గర వివిధ పేర్లతో దోపిడీకి పాల్పడి చివరికి అధికారులు ఎంక్వయిరీకి దొంగల్లాగా శ్రీచైతన్య పేరు ఉన్న అన్నిటిని వేరే దగ్గరికి మార్చి, శ్రీ చైతన్య పేరుతో స్కూల్ యూనిఫాంలో ఉన్న విద్యార్థులను ఒక గదిలో నిర్బంధించడం జరిగిందన్నారు. ఈ ఘటన చాలా రోజుల తర్వాత వెలుగులోకి వచ్చిందన్నారు. అధికారులు పాఠశాలకి కొమ్ము కాయకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేనియెడల టీజీవీబీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు గన్ను కార్తీక్ , జిల్లా కార్యదర్శి తుంగ కౌశిక్, పట్టణ అధ్యక్షుడు వెంపటి అజయ్, నరసింహ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# బీజేపీని ఎదుర్కొనే శక్తి కాంగ్రెస్‌కే ఉంది

- అందుకే ఆ పార్టీలో చేరా
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం



**హనుమకొండ, మన చౌరాస్తా :** బీజేపీని ఎదుర్కొనే శక్తి కాంగ్రెస్కే ఉందని, అందుకే ఆ పార్టీలో చేరానని స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా కడియం కావ్యను ప్రకటించినందుకు ఆయన కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీ, డిప్ దాస్, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. హన్మకొండలోని తన నివాసంలో కడియం కావ్యతో కలిసి విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఆహ్వానం మేరకు ఏఐసీసీ, పిసిసి పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టులో చేరడం జరిగిందన్నారు. పెదేళ్లుగా బీజేపీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నదని, ప్రజాస్వామ్యంగా ఏర్పడిన ప్రభుత్వాలను కూల్చుతోందని మండిపడ్డారు. దేశంలో దళితులు, ముస్లింల పైన దాడులు జరుగుతున్నాయన్నారు. ఎన్నికలలో 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని ఎత్తివేస్తామని అంటున్నారన్నారు. ఒక అంబేద్కర్ వాదిగా రిజర్వేషన్ లు పది కాలలు పాటు ఉండాలని కాంగ్రెస్ పార్టులో చేరడం జరిగిందన్నారు. తెలంగాణ శాశనసభ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీసిందన్నారు. ఘనపూర్ ప్రజలు తనను గెలిపించారని, ప్రతిపక్షంలో ఉన్నందుకు బాధగా ఉండేదన్నారు. దేవాదుల ప్రాజెక్ట్ అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం తీసుకోవాలని కాంగ్రెస్ లో చేరాన్నారు. నియోజకవర్గంలో డిగ్రీ కాలేజీ, హాస్పిట, తాగు, సాగు నీరు లేవన్నారు. తనకు అవకాశాలు కల్పించిన కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. తనపై కామెంట్లు చేస్తున్న ఎర్రబెల్లి దయాకర్రావు పాలకుర్తి నియోజకవర్గంలో తన మనుమరాలు వయసున్న అమ్మాయితో ఓడిపోయారని ఎద్దేవా చేశారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి నిప్పు తొక్కినట్టు మాట్లాడుతున్నారన్నారు. కేసీఆర్ దుస్థికి పల్లానే కారణమన్నారు. తనపై చేసిన ఆరోపణలు నిరూపించకపోతే పల్లాను జనగామ చౌరస్తాలో బట్టలు ఊడదీసి నిలపెడుతానని హెచ్చరించారు. మంద కృష్ణ మాదిగ వ్యక్తిగత విమర్శలు మానుకోవాలన్నారు. ప్రతి సందర్భంలో దండోరా ఉద్యమంలో తాను ఉన్నానన్నారు. తెలంగాణలో మతోన్మాదం పెరుగుతోందన్నారు. దళితులపై దాడులు చేస్తూ, హత్యలు చేస్తున్న బీజేపీకి మంద కృష్ణమాదిగ ఓటు వేయాలని ఎలా చెప్తారని ప్రశ్నించారు.

## ఓటు ప్రాధాన్యతను తెలియజేయండి

- బల్దియా అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్

**హనుమకొండ, మన చౌరాస్తా :** ఓటు హక్కు ప్రాధాన్యతను గురించి ప్రజలకు తెలియజేయాలని బల్దియా అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్ అన్నారు. లోక్ సభ ఎన్నికల నేపద్యం లో వరంగల్ లోక్ సభ నియోజక వర్గ పరిధి 106 వరంగల్ (తూర్పు) నియోజక వర్గానికి సంబందించి స్వీప్ 2024(సిస్టమాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్, ఎలక్ట్రల్ పార్టిసిపేషన్) అవగాహన కార్యక్రమానికి అదనపు కమీషనర్ ముఖ్య అతిధి గా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని అలాంటి ఓటును ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గకుండా స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, అమృత మిత్రలుగా ఓటు హక్కు ప్రాముఖ్యతను గురించి ప్రజల్లోకి విస్తృతం గా తీసుకెళ్లి ఓటింగ్ శాతం పెరగడానికి కృషి చేయాలని అన్నారు. అనంతరం నిర్వహించిన ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమంలో అధికారులు అమృత మిత్రలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ (తూర్పు) నియోజకవర్గ నోడల్ అధికారి కోలా రాజేష్ కుమార్, ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సెక్రటరీ విజయలక్ష్మి, ఈఈలు బీఎల్ శ్రీనివాస్, రాజయ్య, శ్రీనివాస్, టీఎంసీ రమేష్, డీఈలు, సీవోలు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ నాయకులకు మతిభ్రమించింది



**స్టేషన్ ఘన్ పూర్, మన చౌరాస్తా :** కాంగ్రెస్ పార్టీలో చేరికలపై బీఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు కొలిపాక సతీష్ అన్నారు. మంగళవారం స్టేషన్ ఘన్ పూర్ మండల కేంద్రంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంఎల్ఏలు టీఆర్ఎస్ లోకి తీసుకున్న మీరు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం లోకి దానం నాగేందర్, కడియం శ్రీహరి వస్తే జీర్ణించుకోలేక ఎంఎల్ఏ పదవులకు రాజీనామా చేయాలని స్పీకర్, ఈసీకి పిర్యాదు చేస్తామనడం సిగ్గుచేటు అన్నారు. టిఆర్ఎస్ చేస్తే సంసారం కాంగ్రెస్ చేస్తే వ్యభిచారమా అని ప్రశ్నించారు. పదేళ్ల మీ పరిపాలన మీరు చూపిన దారిలోనే మరికొంత మంది ఎంఎల్ఏలు కాంగ్రెస్ లో చేరి టిఆర్ఎస్ పార్టీని భూ స్థాపితం చేస్తారన్నారు. భూ కబ్జాలు, ఫోన్ ట్యాపింగ్, లిక్కర్ మాఫియా కుంభకోణాలు మెడకు చుట్టుకుని కల్వకుంట్ల కుటుంబం జైలు పాలవుతారు అన్నారు. ఈ సమావేశంలో చల్లా తిరుపతి, ఏం.శ్రీనివాస్, జె.శ్రీనివాస్, వెంకటస్వామి, నరేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల నుంచి కలెక్టర్ ను తప్పించండి

**స్టేషన్ ఘన్ పూర్, మన చౌరాస్తా :** సీపీఎం నేతల పట్ల దురుసుగా ప్రవర్తించిన జిల్లా కలెక్టర్ ను ఎన్నికల విధుల నుంచి తప్పించాలని సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్టీ అత్యవసర సమావేశంలో కలెక్టర్ తీరును దుయ్యబట్టారు. జిల్లా కలెక్టర్ తన చాంబర్లో సిపిఎం నేతల పట్ల దురుసుగా ప్రవర్తించి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాను ఎన్నికల విధుల నుండి తప్పించాలని రమేష్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోడెపాక యాకయ్య, మండల నాయకులు వంగపండ్ల సోమయ్య పాల్గొన్నారు.



# లక్నో మరో విజయం

- 28 పరుగుల తేడాతో విక్టరీ
- చిన్నస్వామి స్టేడియంలో క్రికెట్ వార్
- లక్నో 20 ఓవర్లలో 181/5
- ఆర్సీబీ 19.4 ఓవర్లలో 153 రన్స్ చేసి ఆలౌట్

**మన చౌరాస్తా, క్రీడా విభాగం :** ఐపీఎల్ 2024 17వ సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ విజయం సాధించింది. చిన్నస్వామి స్టేడియంలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ను చిత్తుగా ఓడించింది. లక్నో సూపర్ జెయింట్స్ యువ పేసర్ మయాంక్ యాదవ్ మరోసారి చెలరేగాడు. అద్భుతమైన ఫాస్ట్ బౌలింగ్ తో బెంగళూరు ను కట్టడి చేశాడు. 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 181 రన్స్ చేసింది. ఆ తర్వాత బౌలర్ల విజృంభణతో ఆర్సీబీని కట్టడి చేసింది. 182 పరుగల లక్ష్యంలో బ్యాటింగ్ కు దిగిన బెంగళూర్ 19.4 ఓవర్లలో 153 రన్స్ చేసి ఆలౌట్ అయింది. లక్నో పేసర్లు మయాంక్, నవీన్ ఉల్ హక్‌లు పదునైన పేస్‌తో బెంగళూరు బ్యాటర్లను కట్టడి చేశారు. మయాంక్ యాదవ్ 4 ఓవర్లలో కేవలం 14 పరుగులే ఇచ్చి 3 వికెట్లు తీశాడు. దీంతో ఆర్సీబీ 153 పరుగులకే పరిమితమై మూడో ఓటమి మూటగట్టుకుంది. నాలుగు మ్యాచ్‌ల్లో మూడో ఓటమితో ఆర్సీబీ చతికిలపడింది.

చిన్నస్వామిలో బోణీ కొట్టిన బెంగళూరు మరోసారి అదే మ్యాజిక్ రిపీట్ చేయలేకపోయింది. లక్నో జట్టు స్పిన్ ఉచ్చుబిగించడంతో 182 పరుగలు ఛేదనలో ఆర్సీబీ ఆదిలోనే మూడు కీలక వికెట్లు కోల్పోయింది. పవర్ ప్లే ముగిసే లోపే విరాట్ కోహ్లీ(22), డూప్లెసిస్(19), మ్యాక్స్‌వెల్(0)లు పెవిలియన్ చేరారు. మయాంక్ యాదవ్ బుల్లెట్ బంతులతో



విజృంభించగా కామెరూన్ గ్రీన్ (9), రజత్ పాటిదార్(29)లు చేతులెత్తేశారు.

టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ జట్టు భారీ స్కోర్ సాధించింది. టాపార్డర్ బ్యాటర్లు చితక్కొట్టడంతో 181 రన్స్ చేసింది. ఓపెనర్ క్వింటన్ డికాక్ 56 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్సర్లు కొట్టి 81 రన్స్ సాధించి సూపర్ హాఫ్ సెంచరీతో మెరిసాడు. చివర్లో నికోలస్ పూరన్ 40 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. 20 బంతుల్లో ఒక ఫోర్, 5 సిక్సర్లతో ఉతికారేశాడు. టాప్లే వేసిన 19వ ఓవర్లో పూరన్ హ్యాట్రిక్ సిక్సర్లతో లక్నోకు భారీ స్కోర్ అందించాడు. దీంతో కేఎల్ రాహుల్ సేన 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 181 రన్స్ కొట్టింది. ఆర్సీబీ బౌలర్లలో మ్యాక్స్‌వెల్ రెండు వికెట్లు పడగొట్టాడు.






# మరో ముందడుగు..

# చౌరాస్తా.. ఇక..

www.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

పాఠక, వీక్షక దేవుళ్లకు నమస్తే..! మూడేళ్ల కింద చిన్న బ్లాగ్‌తో ప్రారంభమైన నా 'చౌరాస్తా' ప్రస్థానం.. అంచెలంచెలుగా విస్తరించి.. వెబ్ సైట్‌గా మారింది. తర్వాత ఈ - పేపర్‌గా ప్రారంభమై.. నాటి నుంచి నేటి వరకు డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. తాజాగా మరో మైలురాయిని దాటుకుంటూ **RNI** పర్మిషన్‌తో ఇక 'మన చౌరాస్తా'గా మారి మరింత విస్తరించబోతోంది. ఇంతకాలం ఆదరించినట్టుగానే ఇక ముందు కూడా మీరు **'మన చౌరాస్తా'** పేపర్‌ను అక్కున చేర్చుకుంటారని ఆశిస్తూ... **– మీ.. ఉప్పలంచి నరేందర్**


www.manachourasta.com
మన చౌరాస్తా
The Complete News way
సంపుటి : 01
సంచిక : 01 (కాంప్లిమెంటరీ కాపీ)
ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్
31.03.2024
ఆదివారం
పేజీలు : 04
రో 9 మంది?
మిగిలేది 2బీహెచ్‌కే మాత్రమే!